
# ఆద్యంతాలు



కాలేజీనుంచి ఇంటికి వచ్చిన మధు, లోపల నుంచి రెండు కీచుగొంతులు కలిసి నవ్వుకోడం విని ఆగిపోయాడు.

వీధితలుపు కంతలో నుంచితొంగి చూశాడు. మనుష్యులు ఇంకోగదిలో వున్న అలికిడి, కాస్సేపు చేతి గాజులు సన్నగా గల గలలాడిన చప్పుడు. మూడో వ్యక్తి రాక పసిగట్టేసి సంభాషణఆపేసిననిశ్శబ్దత. ఆలోచనలోపడ్డాడు. వీధి తలుపులు దభీమని తెరుచుకుని, మల్లెపువ్వుల వాసనంతా మూటకట్టిబరువుగా విసిరేసినట్లయింది మధు ఉలికిపడ్డాడు. తను గేటుచప్పుడుచేస్తూ తీసుకురావడం "పొరపాటైందిస్మీ" అనుకుని లోపలికి అడుగుపెట్టాడు.

రాధ నవ్వుతూ లోపల ద్వారబంధానికి రెండుచేతులూ అడ్డంపెట్టి, తను అడ్డంగా నిలబడింది. లోపలి వ్యక్తులు కనపడ్డంలేదు.

మధు ఈ సస్పెన్సులో వుండగానే, "అమ్మ పిన్నీ" అని కేకేసుకుంటూ "చిట్టి" పరిగెత్తుకుంటూ ఒచ్చేసింది. చిట్టిని పరకాయించిచూశాక అర్థమైపోయినట్టనిపించింది. ఇంజనీరుగారి పోలికలు వెతకక్కర లేకుండా నే దొరికిపోతున్నాయ్.

"మీఅక్కయ్య భిలాయ్‌నుంచి పొద్దున ఒచ్చినట్టు ఎలాగూ తెలుస్తూనేవుంది కాబట్టి ఎవరొచ్చారని అడగడం అనవసరమనుకుంటాను."

"మహా-సంతోషించారు లెండి. ఎగురూగా పిల కనిపించింది కనక చెప్పేశారు అంతేగా?" అని లోపలివ్యక్తిని ఉద్దేశించే గొంతుతో గట్టిగా దీర్ఘాలు తీస్తూ అంది: "చూశావా, అక్కాయ్, మీ మరిదిగారి దర్పాలూ?"

లోపలి గదిలోని స్త్రీ లేచినట్టు, రెపరెపలాడుతూ చీర నలిగిన చప్పుడు.

"నామరిది ఉట్టి అమాయకుడనుకుంటూండేదాన్ని! ఇప్పుడు రాధ చెప్పిందాంతో అభిప్రాయం మార్చుకుంటున్నాను. ఏవఁయ్యా మరిదీ, కులాసాయేనా?" అంటూ హేమ ప్రవేశించింది. రథం నడుస్తున్నట్టుంది.

మధు తెల్లబోయి ఆమెను పరీక్షగా చూశాడు. రాణీవాసంలోని ఠీవీ, హుందా ఆమె నడకలో, ఆమె ఉచ్చారణలో ఉట్టిపడుతున్నాయి. ఆరేళ్ళ క్రితం చూసిన ఆమెకూ, ఈమెకూ ఎంత భేదం! రిమ్‌లెస్ కళ్ళజోడు మొహానికి నిండిచ్చింది. ఇవి బహిరంగంగా కనపడే మార్పులు.

భిలాయ్‌లో భర్త ఇంజినీరనీ, అత్తవారు చాలా సితిపరులనీ ఆమెలో ఒక గంభీరత, గొప్పింటి యిల్లాలిననే ఒక ఆత్మాభిమానం

ప్రతి కదలికలో, ప్రతిమాటలో తూచినట్టు పట్టెఇవ్వడమే ప్రస్తుతం తను గమనిస్తున్నాడు. చూపు మార్చాడు.

ఆమెప్రక్క రాధ మునిపల్లెలోని అమాయకత్వంఅంతా కళ్ళల్లోనూ, మాటల్లోనూ ప్రతిఫలించే అనసూయా, ప్రియంవదా లాగుంది!

హేమ ఒక పర్వత శిఖరం. రాధ ఒక అగాధం. హేమజీవితం గర్వంగా, తృప్తిగా రొమ్ము విరుచుగుని శిఖరంమీద నడుస్తుంటే, రాధ జీవితం ఏవో చెప్పగోలేని మూగబాధలతో అగాధాల్లోకి కుంచించుకుపోతోంది.

"ఏంటే రాధా? ఇతనికి ఇంత పరధ్యానం ఎక్కువైపోయిందీ? ప్రొఫెసర్లు పరధ్యానానికి పెట్టింది పేరని ఒక వాడుక వుందిలే. అది నిజమేనని నాకు బాగా తెలిసిందిస్మా" అంది హేమ బరువుగా నవ్వి. లోయలోకి పడిపోతున్న జలపాతం లాగుంది ఆ నవ్వు.

తన స్థితికి తనూ నవ్వుకున్నాడు.

"అమ్మపిన్నీ, ఎవరీనళ?" అని రాధ చెవిలో మెల్లిగా అడిగా ననుకుని, రహస్యం కొస్తా అందరూ వినేశారని తెలిశాక సిగ్గుపడిపోయి రాధ భుజాలమీద మొహందాచేసుగుంది చిట్టి.

"బాబాయే, పిల్లా", అంది రాధ సాగదీస్తూ.

వ్యక్తులమీద కాలం విచిత్రంగా ముద్రవేసి గతంలోకి తప్పుగుంటుంది. ఎంతో నాజూగ్గా, అమాయకంగా తన పెళ్ళిలో చలాకీగా తిరుగుతూన్న హేమలో రవీ, స్వాతిశయం, చమత్కార సంభాషణా—ఇవికాక శారీరకంగా కొస్త లావూ! చిట్టిని చూడ్డం ఇదే మొదటిసారి. తండ్రి పోలికలూ, తల్లిరంగూ కలిసి చాలా ముద్దుగా ఉంది బాబ్డ్ హేర్, సాక్సులో కూడా చిన్న చిన్న బూట్స—ఇవి పూర్తిగా ఇంగ్లీష్‌వాళ్ళపిల్లగా మార్చేశాయి.



# ★ ఆద్యంతాలు ★

చిట్టి విపరీతంగా అల్లరి చేసేస్తోంది.

"అమ్మపిన్నీ! మా కాన్వెంట్‌లో ఎంత ఎంచక్కటి కథలు చెప్తారనుకున్నావ్? మరి నువ్వూ ఒక మంచికథ చెప్పవ్?" అని బతిమాలుకుంటున్నట్టు రాధ మొహాన్ని తన వైపుకి తిప్పుకుంది.

"ఈ పిల్లకి నా దగ్గిరకన్నా, దీని పిన్ని దగ్గిర ఊహూ-చనువు. ఈ రాధమ్మ కన్నతల్లీ, నేను పెంపుడు తల్లీనూ దీని దృష్టికి." హేమ స్వగతం చెప్పుకుంది. ఆమె గొంతులో కొంత అసూయ నీడగా ధ్వనించడం మధు గమనించాడు.

వెంటనే రాధ అమాయకంగా,

"మరేనే అక్కాయ్! పోనీ దీన్ని మా యింట్లో అట్టే పెట్టెయ్యరాదు టే? 'మా' పిల్లకి ఏ లోటూ రానివ్వంలే," అంది హామీ యిస్తున్నట్టు.

బగులుగా హేమ నవ్వింది. కచ్చితంగా సమాధానం ఇవ్వాల్సినసమయంలో తప్పించుగోడానికి వేసే గడుసు ఎత్తుగడల్లో ఈనవ్వు ఒకటి.

ప్రపంచంలో తనను మానవస్వభావాలు ఆశ్చర్యపరిచేటంత గాఢంగా మరేవీ కదలించలేవు. ఆ రోజు దాకా ముక్కూ, మొహంకూడా సరిగ్గా తెలీని రాధకి చిట్టి అంత ప్రాణం ఇవ్వడమేమిటి? 'పూర్వజన్మ సంబంధం' అని తలనెరిసిన పెద్దవాళ్లు తేలిగ్గా ఒక మాటతో కొట్టిపారేస్తారు. కాని తార్కికంగా ఆలోచించే తనలాటి వ్యక్తి ఆ సమాధానంతో తృప్తిపడడు.

రాధ సృష్టికి ఒక పుష్పాన్ని సమర్పించింది. మూడేళ్ళలోనే ఆ పుష్పం తొడిమ నుంచిరాలి పంకుటాకుల్లో పడిపోయింది. ఇప్పుడు చిటిని చూడగానే ఆమెలోని పూర్వపు మాతృత్వం అగ్నిపర్వతంలా బద్దలవుతోంది. లోపల్నించి 'లావా' అంతా అలావస్తూనే ఉంటుంది, 'అయిపోవడ' మంటూ లేకుండా.

రాధ చిట్టిని ఎత్తుగుని కబుర్లు చెబుతూ ఆడిస్తోంది. అంతకన్నా ఎక్కువే ఆ రెండు హృదయాలూ లిపీ, భాషాలేని మూగబాధలతో ఏమిటేమిటో చెప్పుకుంటున్నాయ్. చిట్టి రాధ పచ్చటికంఠానికి, ఆమె పెద్ద కొండ్రతాచులాటి జడని చుట్టేసి, ఆ కంఠాన్ని గట్టిగా కావిలించుకుంది. రాధ పెదాలు చిట్టిబుగ్గల్ని స్పృశిస్తున్నాయ్. చంద్రుణ్ని రాహువు పెనవేసుకున్నట్టు జడ—మాధవిలత సుకుమారంగా అల్లుకుపోయినట్టు 'చిట్టి'. మధుకి యీ విచిత్ర సౌందర్యం, యీ అన్యోన్య సమాకారం వ్యాఖ్యానంలేని ఒక కఠినపద్యంలా, పరిష్కారం కనిపించని ఒక చిక్కు సమస్యలా మిగిలిపోయాయి. సృష్టిని 'నీ విశ్వరూపం చూపించవ్?' అని అడిగితే ఆమె నవ్వేసి ఊరుకున్నట్టుంది.

హేమ జడవేసుగోడం ముగించుకునివచ్చి చిట్టికి స్నానం చేయించడానికి తీసుకువెళుతోంది. మధు గుడ్డలు మార్చుకుని వచ్చాడు.

"అమ్మపిన్నే! నాకు నీళ్లు పొయ్యాలి. చూడు అమ్మపిన్నీ", అంటూ హఠం వేసింది చిట్టి.

"అమ్మపిన్నిని చూడ్డానికిముందు నాచేత నీళ్ళు పోయించుగోలేదూ? ఎప్పుడూ 'అమ్మపిన్నీ', 'అమ్మపిన్నీ' అని తెగగోలచేస్తావ్. మాట వినకపోతే ఇవాళే ఇక్కణ్నించి బయల్దేరడం." బలవంతంగా 'చిట్టి'ని పొదివి పట్టుకుంది హేమ. తల్లిననే అధికారాన్ని తను నిరూపించుకోడంలో శక్తులన్నీ కలిసి పెనుగులాడుతున్నాయి ఆమె ప్రయత్నాల్లో. దాంతో చిట్టి మరీ రెచ్చిపోయింది.

"ఒద్దు. అమ్మపిన్ని దగ్గిరే ఉండిపోదాం" అని ఏడుస్తూ తల్లి కాళ్ళని చుట్టేసుకుంది. హేమ ఉద్రేకాన్ని అగుపులోకి పెట్టుగోలేకపోయింది. టపటప లెంపకాయలు వాయించేసింది. చెవులు రెండూ పట్టుకుని గుంజేసింది. అందమైన బాబ్‌డ్ హేరంతా లంకించుకుని వంగదీసి వీపుమీద గుద్దేసింది. రాధ గబగబ వెళ్ళి చిట్టిని దగ్గరకిలాక్కుని, ఎత్తుకుని బిగువుగా గుండెలకు ఒత్తుకుంది. సృష్టిపడే ప్రసవవేదన ఆమె నాడిలో స్పందిస్తోంది.



ఆలోచనాలోచన

చిత్రం: చక్రవర్తుల వెంకటనారాయణ -పార్వతీపురం.

హేమ మొహం కోపంతో జేవురించుకుపోయింది—అస్తమిస్తున్న సూర్యుడి వెంపు ఆకాశంలాగ.

సానుభూతిచూపే వ్యక్తి కనపడ్డంతో, చిట్టిలో భాషలేని దుఃఖం చెలియలికట్ట దాటిపోయింది. రాధ కళ్ళొత్తుగుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

ఈ వ్యక్తులూ, విచిత్రమైన అసూయలూ కోపాలూ, దుఃఖాలూ, జాలీ, సానుభూతీ చూస్తూ ఆలోచనలోపడ్డాడు మధు. ప్రపంచంలో తనకింకా అర్థంకానిది ఒక్కటే— అది 'మానవస్వభావాలు'.

'ఎన్ని సంఘర్షణలైనా, అంతకుమునుపు ఏమీ జరగనట్టే స్త్రీలు మళ్ళీ యథాప్రకారంగా కలుసుకుపోతారు' అనుకుంటూ వీధితలుపు తీసుకుని బయటపడ్డాడు.

*　　　*　　　*

రాత్రి భోజనాలయాక అందరూ బయట వెన్నెట్లో కూచున్నారు. సాయంత్రం వచ్చిన తుఫాను వెలిసి ప్రశాంతంగాఉందనుకుంటూ పచార్లు చేస్తున్నాడు మధు. చిట్టి 'అమ్మపిన్ని' ఒళ్ళో ముడుచుకుని పడుకుని రాధ జడకోసలు కాస్సేపు మీసాలులా చుట్టుకుంది. కాస్సేపు తనలో తను మాట్లాడుకోవడం, కూనిరాగాలు తియ్యడం సాగించింది. హేమ 'కేన్ సోఫా'లో విశ్రాంతిగా కూచుని తాంబూలం వేసుకుంటోంది.

"బావకూడ ఒచ్చివుంటే ఎంతో బావుండేదే అక్కాయ్" అంది రాధ-ఎంత బావుండేదో ఆలోచిస్తూ.

"ఎక్కడ తీరికుంటుందమ్మా? పనితో ఊపిరి తిరగదు. ఏవయ్యా ప్రొఫెసర్, ఈ దిక్కుమాలిన బడిపంతులు పనిమానేసి వేరే ఏదేనా చూసుగోకూడదూ? ఎంతకాలమని ఉన్నచోటే ఉంటం?"

రెండువజ్రాలికి విలువకట్టి భేదాన్ని పరీక్షించేవజ్రాలవర్తకుడిమనస్తత్వం అందులో కనిపించి మధుబాధపడ్డాడు. వ్యక్తినిజంగా జీవించే వ్యక్తిత్వానికీ, అబద్ధంగా జీవించే ఉద్యోగ జీవితానికీ ముడిపెట్టి ఆ వ్యక్తి విలువనికొలిచి చూస్తుంది సంఘం!.

రాధ నిట్టూర్చింది.

"ఏమిటోనమ్మా ఏం చేస్తాం? అందరూ ఇంజినీర్లే కాలేరు. అందరూ హేమఒదిన్లూ కాలేరు. అర్హతవున్నవాళ్లని అదృష్టం వరించదు. అదృష్టం వరించిన వాళ్ళకి అర్హతవుండదు" అనేసితనమాటల్లోఎక్కడో వ్యంగ్యం దాక్కుని ఉందనుకున్నాడు.

"అయ్యోర్రాత. ఎంతసేపూ యీ మిట్ట వేదాంతమేనే!—పోని బావ ఏదేనాచూస్తా

లేమో?" రాధ అమాయకంగా అడిగింది.

మధు ఘట్టుని విసిగాడు.

"ఏమిటది రాధా? మనింట్లో అతిథిగా వున్నందుకు కోరే ప్రత్యుపకారమా? బావుందికదూ? మాటాడ్డం చేతకాకపోతే ఊరుకోవాలిగాని"—.

"పోన్లెండి. అయినా మీతో ఎవరూ అనేదులెండి." అంది రాధ బుంగమూతి పెట్టి. మసకవెన్నెట్లో ఆమె బుగ్గలమీద కన్నీటిచార అతను చూశాడు.

హేమ కళ్ళజోడు తీసేసి, పమిటి కొంగుతో కళ్ళు తుడుచుగుంది. దంపతుల మధ్య కలహానికి తను నారదుడైనట్టు గ్రహించడానికి ఆట్టేసేపు పట్టలేదు.

ఇందాకా తను వ్యంగ్యంగా అన్నమాటకి హేమ నొచ్చుగుందేమోనని మధు పశ్చాత్తాపపడ్డాడు. దాని విరుగుడుకోసం ఆలోచిస్తూ.

"ఒదినా! ఆయన్నికూడా తీసుకురానందుకునీకు విధించే శిక్షేమిటో తెలుసా? నువ్విక్కడే ఉండిపోవాలి. అప్పుడాయనే నిన్ను వెదుక్కుంటూ యిక్కడికి ఒస్తారు. అలాగేనా మీ దంపతులు పిల్లలతో యిక్కడ వుండడం జరుగుతుంది."

"బావుంది. పూర్వం నలుణ్ని వెతుక్కుంటూ దమయంతి బయల్దేరినట్టు ఇప్పుడు నాకోసం ఆయన!" మనస్ఫూర్తిగా విరగబడి నవ్వింది హేమ. రాధకూడా యిందాకటి గాయాన్ని మరిచిపోయి నిర్మొహమాటంగా నవ్వేసింది. హేమ తృప్తికోసం మధు చాలాసేపు దాకా నవ్వు ఆపలేదు.

"అసలు నేను గవల్సిన సమయంకాదు బాబూ! ఆయన తరఫు చుట్టాల్లో ఒక అమ్మాయి పెళ్ళికి ఆయనకూడా రాలేకనన్ను పంపించారు. మళ్ళీ ఖిలాయ్‌వెళుతూ తోవలో నేకదా, మీఅందర్నీ చూద్దామని దిగాం.

"చూసివెళ్లడం కాదమ్మోయ్. మరి నాలుగురోజులు యిక్కడేవుండి యీ బీద భక్తులు ప్రేమతో సమర్పించే పత్రం, పుష్పం, ఫలం, తోయం స్వీకరించి మరీ వెళ్ళాలి."

"అబ్బ! పేద్ద! ఎల్లాగైతేనేం నాలుగు రోజులుండమన్నారు." అంది రాధ.

"బావుందర్రా మీ కీచులాట! అయినా ఉండదల్చుకున్న వ్యక్తి సమ్మతం మీదగాని ఏ నిర్ణయం జరగదుకదా!"

"పోన్లేవె అక్కోయ్. కాని చిట్టిని మాత్రం ఒదిలేసి వెళ్ళు."

"అబ్బ. ఎక్కడా ఒక్క ఆకేనా కదలడంలేదు బాబూ." జడ విప్పేసి ముడి చుట్టుగుంది హేమ.

"జవాబు చెప్పవేం వే? ఇష్టంలేదా ఏమిటి?"

"చిట్టిని ఒదిలిపెట్టి నేను వెళ్ళడంకన్నా నువ్వే మాతో ఒచ్చెయ్యకూడదూ?" ఈ ప్రసక్తి తేవడం యిష్టంలేనట్టు కంఠధ్వనిలో వ్యక్తమౌతోంది.

"బావుందే. అక్కవికదా అని ఆశపడ్డందుకు ఇదిటే నీ జవాబూ? పోనీ అచ్చంగా ఒద్దులే. కొన్ని రోజులు అట్టే పెట్టుగుని మళ్ళీ నీ కూతుర్ని నీకే పదిలంగా ఒప్పచెబుతాలేవే తల్లీ!" ప్రవాహంలో సుడిగుండంలోకి జారిపోతూ, మధ్యలో చేతికి తగిలే చెట్టుకొమ్మో, గడ్డిపోచో ఆశగా పట్టుగోడానికి చేసే ప్రయత్నం ఆమె గొంతులో గమనించాడు మధు! 'హేమ ఒక పర్వత శిఖరం, రాధ ఒక అగాథం' అనే సత్యం ఎంతనిజం! మొత్తానికి ఈ విరుద్ధశక్తుల సంఘర్షణకి తను ప్రేక్షకుడైనందుకు లోలోపల తమాషాగానే ఉన్నా, సంఘర్షణ ఎవరి మనస్సుల్లో అశాంతిని రేపుతుందో అని భయంగానేవుంది. పిల్లలంటే ప్రాణమిచ్చే స్త్రీ మరో స్త్రీని ప్రాధేయపడ్డం తన ఆత్మాభిమానాన్ని త్యాగం చేసుగోడం! అందులో, శాంతని చిట్టిలో చూసుగుంటూ మళ్ళీ జీవించడం ప్రారంభిస్తోంది రాధ. ఈ స్వల్పకాలంలోనే యిద్దరికీ మమకారం ఒక లతలాగ అల్లుకుపోయింది. ఆధారాన్ని తీసేస్తే లత నిలవలేనట్టు, ఆ ఆలంబనాన్ని తీసెయ్యొద్దని జాలిగా మొరపెట్టుకుంటూ కాళ్ళని పెనవేసుగుంటోంది యీ మమకారం! రాధ కోరే హక్కు హేతువాదాన్ని మించిపోయింది. కాని మాతృత్వంలోని 'కడుపు తీపి' ననుభవించిన ఈ రాధే తన స్థానంలో నిలబడి అడిగే హేమకో, మరో స్త్రీకో తన కూతుర్ని యివ్వగలదా? దానికి వచ్చే జవాబు హేమ ప్రవర్తనే! పోతే, ఎంత తోబుట్టువైనా చిట్టిని రాధకి ఒప్పజెప్పడం మాతృత్వానికి అసాధ్యమైన త్యాగం కనక హేమలో నేరంలేదు. చిట్టి ఎంతో అమాయకంగా, పసి హృదయంతో రాధని ప్రేమించడం మరో స్త్రీలో కన్నతల్లిని చూడ్డం, తనను తృణీకరించడం కాబట్టి తను చూసి సహించలేక పోతోంది. ఇదీ ఆమె దౌర్బల్యం. ఈ లత పెరిగి పెద్దదైతే చెట్టునుంచి విడదియ్యడమే అసాధ్యం.



"నవ్వుతూనే వున్నామయ్యా మహానుభావా; దబ్బున తియ్యి!"

విడదీసినా అది మనకు దక్కదు కూడా. హేమకి ఈ ఆలోచన ఉండడం సహజమని రాధ గ్రహించి తన కోరికని చంపుగోలేదు. పోనీ, రాధ చెప్పినట్టు కనీసం కొంత కాలమైనా చిట్టిని విడిచిపెట్టగల త్యాగమైనా హేమ చెయ్యలేదు! ఇద్దరూ యీ సంఘర్షణలో పడి కొట్టుగుంటున్నారు.

మధు ఆలోచిస్తున్నాడు. చూస్తున్నాడు. ఈ ఆలోచనకి, తను చూస్తున్న దానికీ సమన్వయం కుదురుతోంది.

"చలిగాలిలో పడుకుంటే జబ్బు చేస్తుందమ్మా. లోపల పడుకుందూగాని," అని చిట్టిని లేవనెత్తుగుని బరువుగా అడుగులేసుగుంటూ రాధ లోపలికి వెళ్ళింది. మాగన్ను వేసిన ఒదినెగార్ని లేపి మధు లోపలికి వెళ్ళాడు.

* * *

ఆ సాయంత్రానికి హేమ ప్రయాణం పెట్టుగుంది. హేమనిశ్చయాన్ని మార్చడం అసాధ్యమని తెలిసినా, ఆమెను మరోరోజు

(52-వ పేజీ చూడండి)



సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి

భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలను పునర్యౌవనమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/22, మేల్ మాయిల్. (P. O.) (N A. Dt ) S. India.

# ★ ఆద్యంతాలు ★

[11-వ పేజీ తరువాయి]

ఆపాలని దంపతులు చూశారు. ఆమె యీసారి కొంచెం కఠినంగా అసమ్మతి ప్రకటించడం మనస్సుకి కష్టమనిపించింది. తన నిస్సారజీవితం తలుచుకుంటుంటే, రాధ హృదయాన్ని ఏదో మూగబాధ తడిగుడ్డని పిడపెట్టినట్టు పిడపెడుతోంది. తనజీవితంలోకి చిట్టిప్రవేశ నిష్క్రమణాలు, ఏనాడో జీవించడం మానుకున్న పూలమొక్కకి ఎవరో దయదలిచి నీళ్ళుపోసి, అది చిగురువెయ్యగానే నీళ్ళుపొయ్యడం మానేసినట్టున్నాయి. మధు ఆమెను పిలిస్తే గదిలోంచి వచ్చింది. తుఫాను వెలిసిన ఆకాశంలా మొహం ఆమె మూగబాధని తెలుపుతోంది. దాని పరిష్కారపు తాళంచెవి అతని చేతిలో లేదు. ఎవరిచేతిలోనూ లేదు.

"పోనీ నువ్వూ భిలాయ్ వెళ్ళకూడదూ? కొన్నాళ్ళక్కడవుండి ఒద్దూగాని."

"..........."

"నా గురించి ఆలోచిస్తున్నావా? నేనెలాగైనా గడుపుకుపోగల్ను."

"ఎబ్బే, ఏం బావుంటుంది? ఛ—అదీకాకా, ఎన్నాళ్ళనీ వుండడం? అభిమానానికి అంతెక్కడనీ?" పెదాలమీద లేని నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అంది.

"సరే, నీయిష్టం."

లోపల హేమ సామానంతా సర్దుకుంటున్న చప్పుడు రాధని మరీ క్రుంగదీసింది. ప్రకృతంతా తనకి విరోధంగానే పని చేస్తోంది! లోపలికివెళ్ళి తలుపులేసుకుని, నిద్రపోతున్న చిట్టిని బిగువుగా గుండెలికి హత్తుకుని పడుకుంది. చిట్టి సామీప్యం, రూపం, స్పర్శ గుండె లోతుల్లోంచి అలలుగా, కెరటాలుగా దుఃఖాన్ని విజృంభింపజేశాయి. యుగయుగాలుగా తనలో తను కుమిలిపోతున్న బాధనంతా తుఫానుగా వర్షిస్తూ ఏడుస్తున్న ప్రకృతి రాధ!

సాయంత్రం తలుపుతీసుకుని ఒచ్చేటప్పటికి మధు టిక్కెట్లతో అప్పుడే ప్రవేశించాడు. హేమ చిట్టిని ప్రయాణానికి బయల్దేరదీస్తోంది. రాధ గబగబ ముస్తాబై ఒచ్చేసరికి టాక్సీ ఒచ్చింది. అందరూ స్టేషనుకి బయల్దేరారు. కంపార్టుమెంట్లో చోటు చూసుకుని కూచుంది హేమ.

"వెళ్ళగానే ఉత్తరం రాస్తావ్ కదూ? ఏం చిట్టీ, పిన్నికి నువ్వూ రాయాలి" అన్నాడు మధు. రాధ వెర్రిపిల్లలా చూస్తూ నుంచుంది.

"అలాగే. ఎప్పుడో ఓసారి వీలుచేసుకుని యిద్దరూ రాకూడదూ?" అంది హేమ.

మధు నవ్వుతూ తలూపాడు. బండి కూత కూసింది. రాధ ఉండబట్టలేక పోయింది. ఒక్కసారి చిట్టిని ఎత్తుకుని గట్టిగా కావిలించుకుంది. దీనికంతా కారణం తెలుసుకున్న చిట్టి రాధ భుజాలమీద తల అదుముకుంటూ ఏడుస్తోంది. కాటిక అంతా పులుముకుపోయి కళ్లు మరీ విశాలంగా కనిపిస్తున్నాయ్.

"అమ్మపిన్నీ, నువ్వూ రావూ?", అంది రాధ మొహం తనవెంపుకి తిప్పుకుని.

"అలాగేనమ్మా."

"ఎప్పుడూ?"

"నువ్వు బుద్ధిగా చదువుకుని పెద్దదానివై పెళ్ళి చేసుకునేటప్పుడు తప్పకుండా ఒస్తా."

"అమ్మో! అంతదాకా రావూ?" మొహంలో మొహం పెట్టి అడిగింది.

రాధ తలవంచుకుని ఏం చేస్తోందో మధుకి తెలుసు.

"బండి కదుల్తోంది. ఒదినెకి యిచ్చెయ్ పిల్లని."

"ఎంత కఠినాత్మురాలివే అక్కాయ్," నవ్వడానికి వ్యర్థ ప్రయత్నంచేస్తూ అంది రాధ.

హేమ కళ్ళు చిట్లించి నవ్వుతూ చెయ్యి వూపింది. బండి కదిలింది. రాధ చిట్టికేసి ఆఖరిసారి చూసి, చెయ్యివూపి తలదించేసుకుని, పమిటికొంగు నోట్లో కుక్కుకుంటూ వెనక్కి తిరిగింది. ఈ దృశ్యాన్ని చూడలేక మధు పెద్దపెద్ద అంగలేసుకుంటూ వెళ్ళిపోయాడు ముందుకి.

* * *

నెల్లాళ్ళయాక, భిలాయ్ పోస్టల్ ముద్రతో ఒకఉత్తరం రాధకి తన కేరాఫ్ అడ్రెస్‌తో కాలేజికిరాగానే మధు అప్రయత్నంగా కవరు చించాడు. చించాక పశ్చాత్తాప పడ్డాడు. ఎప్పుడూ రాధకొచ్చే ఉత్తరాలు చదవనివాడు, హేమ దగ్గర నుంచీ, (అదిదస్తూరీ తెలుస్తూనే ఉంది) అందులో నెల్లాళ్ళ ఆలస్యం అయాకా రావడంతో కుతూహలాన్ని ఆపుకోలేకపోయాడు. చిట్టికూడా 'అమ్మపిన్ని'కి తప్పకుండా రాసిఉంటుంది. తనలా ఉత్తరాన్ని చించడమో, రహస్యంగా చదువుకోవడమో వెనకనుంచి రాధో, ఎవరో చూస్తే ఎలాగుంటుంది? ఈ ఆలోచన రాగానే సిగ్గుపడిపోయాడు. దౌర్బల్యానికి సంస్కారం ఒక్కొక్కప్పుడు లొంగిపోతుంది.

ప్రశస్తమైన కాఫీ పౌడరు

స్వచ్ఛమైనది — శ్రేష్ఠమైనది

Fresh, Fragrant & Delicious

ఆంధ్ర కాఫీ పౌడరు

ANDHRA Coffee

ఆంధ్ర కాఫీ యిండస్ట్రీ, గుంటూరు

Quality is our Motto

బ్రాంచీలు:- బ్రాడీపేట, బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట, నిడుబ్రోలు.

ఆంధ్రా కాఫీ ఇండస్ట్రి

H. O. పట్నంబజారు - గుంటూరు-1

తీసి చదివినందుకు ప్రతిఫలంగా తగిలిన 'షాక్'నుంచిచాలా సేపుగాకా తేరుకోలేదు. ఉత్తరమంతా ముక్తసరిగా, నిందాగర్భితంగా నడిచింది. సారాంశం: చిట్టిభిలాయ్ వెళ్ళినప్పట్నించీ టైఫాయిడ్‌తో మంచమెక్కిందిట. రాత్రి నిద్రలో 'అమ్మపిన్నీ' అంటూ కలవరింతలతో ఏడవడం, రానురాను జ్వరంముదిరి 'డెలీరియం'లోకి దిగి, మూసిన కన్ను తెరవలేని అచేతనస్థితిలోకూడా 'అమ్మపిన్నీ'అని కలవరిస్తూనే పోయిందిట. టెంపరేచరు ప్రత్యక్షంగా ఎలాగూ కనిపిస్తూనేఉంది కనక డాక్టర్లే కుదర్చాలని హేమ పట్టుదల. చివర తగిలించిన ముక్కలే మధుని గుండెల్లో తన్నినట్టు బాధించాయ్.

"మధ్యలో ఎక్కడా దిగకుండా పెళ్ళినుంచి సరాసరి యిక్కడికే ఒచ్చేసిఉంటే, పిల్లదక్కేదేమో! ప్రాణం పోయేటప్పుడు కూడా కన్నతల్లిని విస్మరించడం ఏ కన్నతల్లి మరిచిపోగలదు?"

గుండె చేత్తో పట్టుకుని కూచుండిపోయాడు. హేమ అలారాసినందుకా? చిట్టికి నూరేళ్ళూ నిండినందుకా? రాధ యిదివిని ఏమౌతుందో అనా? దేన్నో వెతికి పట్టుగోలేదు. హృదయం ప్రతిధ్వని పలకడంలేదు ఇంద్రియాలూ, బుద్ధీ బాహిరజ్ఞానాన్ని పోగొట్టుగుంటున్నాయ్. సృష్టి అర్థంలేని వికారస్వరూపంతో పళ్ళికిలిస్తోంది. శాంతనీ, చిట్టినీ ఎందుకిచ్చినట్టు? ఎందుకు లాక్కున్నట్టు? మానవజీవితంలో తర్కంలేదు.

ఉత్తరం వాసనచూశాడు. చిట్టి వాసన వేసింది. సరదాగా ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ, నవ్విస్తూ ముచ్చటగా మూన్నాళ్ళలో జీవితాన్ని ముగించేసుకుని వెళ్ళిపోయిన చిట్టి ఒతికుండగా విలువకట్టలేనంత విలువైన చిట్టి! పోయినతరవాత, గుప్పెడు మట్టీ, గల్లటి ఎముకలూ, ఒకటిముప్పావు రోజుల సామీప్యం తాలూకు స్మృతులూ!

మనస్సు వెనకితిరిగి చూసింది. ఆ రోజు సాయంత్రం చిట్టీవాళ్ళూ ఒచ్చారని రాధ పడ్డ వెర్రిఆనందం, హేమ కొడుతూంటే రాధవెళ్ళి చిట్టిని లాక్కోడం, ఆ గాఢ పరిష్వంగంలో రెండు నిండుహృదయాలు మూగబాధతో, మాడ్డంమానేసి నిశ్శబ్దంగా దర్శించడం, రాధ మొహాన్ని తన వెంపుకి తిప్పుకుని దిగులుగాచూసే చిట్టి, స్టేషనులోని అంత్యఘట్టం. చివరికి మిగిలినవి ఆద్యంతాల స్మృతులు!

రాధ! వెలిసిపోయి, కళాకాంతులు పోగొట్టుగుని ఎవరి నిర్దాక్షిణ్య ఫలితంగానో నేలరాలిన ఒక వాడినపువ్వు! ఆ పువ్వు మీదనుంచి విషాదానుభవాలు కర్కశంగా తొక్కుకుంటూ పోతున్నాయ్. ఉన్నట్టుండి ప్రపంచమంతా ఒక మహాశ్మశానం అయిపోతే ఆ బీభత్సవాతావరణంలో ఏకాంతంగా శిథిలాలమధ్య కూచుని సృష్టిని సింహావలోకనం చేసుకుని దానికి స్త్రీ హృదయం, కన్నతల్లి 'కడుపుతీపి' లేవని బాధపడుతుంది. శపించడానికి తను ముని పత్నో, దేవతాలలనో కాదు కనక తన ఆత్మతో తనురాజీపడి ఊరుకుంటుంది.

అనురాగం అవధిని దాటితే విషాదాంతంగా పరిణమించక మానదని థామస్ హార్డీ అంటాడు. చుట్టూ మత్తెక్కించే సౌందర్యభారంతో ప్రకృతి నవ్వుతూ చేతులెత్తి ఆహ్వానిస్తూంటే, ప్రపంచమంతా మిథ్యకనక సృష్టి సౌందర్యం అంతా మాయ అనుకుని కళ్ళుమూసుకు కూచోమనడం! రాధలాటి వ్యక్తులు ఇలా కృతంగా జీవించలేరు. నీళ్ళలోంచి తీసి గట్టున పడేసిన చేపల్లా అయిపోతారు.

నడుస్తున్నాడు. ఇల్లు ఒచ్చింది. రాధకి ఈ ఉత్తరంయిస్తే పర్యవసానం ఊహాకందనిది. ఇవ్వకుండా, ఈ వార్త చెప్పకుండా ఊరుకుంటే ఎప్పటికైనా బయటపడితే తనకి నింద తప్పదు. ఇచ్చి ప్రమాదంలో పడ్డంకన్నా, నింద భరించడం చేతులారా కోరుకుని సంతోషంగా విషాన్ని మింగడం. చివరికి ఉత్తరం ఇవ్వలేదు. కాగితాల మడతల్లో దాచేసి, బీరువా మూసేశాడు. దొంగతనం చేసి బయటపడిపోతుందేమోనని బాధతో దొంగ పడే అవస్థ ఎలాగుంటుందో అనుభవంలోకి బాగా వచ్చిందనుకున్నాడు. ఆ తరువాత రాధ చిట్టి ప్రసక్తి తెచ్చినప్పుడల్లా తన నేరానికి తను అనుభవించే బాధ ఒక ఆజన్మ శిక్షఅయి కూచుంది. ఒకటి రెండుసార్లు భిలాయ్‌నుంచి ఇంతదాకా ఉత్తరంకూడా రాలేదనీ, చిట్టిని చూడకపోతే ఉండలేనని నిశ్చయించుకుని రాధ చివరికి తన ఆత్మాభిమానాన్నికూడా త్యాగంచేసుకుని భిలాయ్ వెళ్ళి రావాలంటూ మొదలెట్టింది. ఈ కొత్త సమస్యతో మధు మరీ హడలిపోయాడు. ఆమె ప్రయాణ ప్రయత్నాన్ని మానిపించడానికి రకరకాల ఆటంకాలు ఆలోచించాడు. బతిమాలుకున్నాడు. ఆఖరికి వాయిదా వేస్తున్నాడు.

కాని మధు దొంగతనం దాగలేదు. ఒక రోజు సాయంత్రం కాలేజినుంచి తిరిగి ఒచ్చేసరికి రాధ చేతుల్లో మధుని వంచించిన దోషిలా ఒణికిపోతూ కనిపించింది ఆ ఉత్తరం. రాధ తలఎత్తి అతన్ని చూసింది, ఆ చూపులో జీవం, కాంతీ, రంగూ, భావం ఏదీలేదు. వట్టి వేదాంతిదృష్టి.

రాధదగ్గిర కూలబడ్డాడు.

"క్షమించవ్ రాధా? ఏ శిక్షా నా నేరానికి చాలదు. నీకేదైనా ప్రమాదం సంభవిస్తుందని చూపించలేగు రాధా. క్షమించవ్?" గొంతు ఒణికిపోతోందిఅస్థిరంగా. హఠాత్తుగా చచ్చిపోతే ఎంత బావుణ్ణనుకున్నాడు.

లోకానికి మొహం చూపించలేక శాశ్వతంగా కనపడకుండా, వినపడకుండా ఎక్కడికో మాయమైపోడానికి వెతికే మార్గం!

రాధ మళ్ళీ చూసింది. ఆమె పెదవులు విరక్తిగా పలుకుతున్నాయి.

"ఎంత పనిచేశారండీ! అక్క చిట్టిని నాకు దూరం చేసింది. మీరు ఆ వార్త వినడానికికూడా దూరంచేశారు!"

అందులో బాధలేదు. ఉద్రేకంలేదు.

అది ఆద్యంతాల స్మృతుల ప్రతిధ్వని. ★

## ★ కర్నూలు కబుర్లు ★

( 16 వ పేజీ తరువాయి)

తూంది. ఈ క్యాంపులు మూడింటిలోకూడా పార్కు అనబడేది లేదు. ఈ సిమ్మెంటు దిమ్మెలను తొలగించి, ఈ ప్రదేశాన్నంతా బాగుచేసి పార్కు గాని కాయగూరల క్షేత్రం (వెజిటబుల్ ఫారమ్) గాని ఏర్పాటు చేయమని స్థానిక ఎన్. జి. ఓ. సంఘంవారు తీర్మానించి ప్రభుత్వానికి సూచించారు. కాని భాగ్యనగరం బడా సాబ్‌లకు 'వినదగునెవ్వరు చెప్పిన' అన్న ఆర్యోక్తి అర్థం కాలేదేమో!

ఆదిలో ఈ క్యాంపుల్లోని ఇళ్ళ సర్కిళ్ళమధ్య ఒక నీటి ఫౌంటెన్, దాని చుట్టూ పిల్లలు ఆడుకోవడానికి ఇసుక, ఒకటి రెండు సీ-సా బల్లలూ అవీ వుండేవి. క్రమంగా అవన్నీ మాయమయిపోయి ఫౌంటెన్ల నిండా రాళ్ళు, ఫౌంటెన్ల చుట్టూ జిల్లేడు, పల్లేరు మొదలయిన మొక్కలు కన్పడుతున్నాయి. అప్పటి ఉపముఖ్యమంత్రి శ్రీ నీలంవారు తెరచారన్న విషయాన్ని చాటుతున్న పాలరాయి ఒకటి 'బి' క్యాంపు ఉత్తరదిశలోవుంది. దాని చుట్టూ ఒక పార్కులాటిదివుంది; కాని అక్కడ మచ్చుకోక గడ్డిపోచ కన్పించదు. అక్కడేపిల్లలు వుయ్యాల లూగడానికని నిర్దేశించబడిన స్తంభాలూ, కొక్కాలూ వున్నాయి. కాని ఉయ్యాలపీటలు గాని గొలుసులు గానిలేవు. ఆ ప్రక్కనే పిల్లలు ఎక్కి జారడానికి పన్నెండడుగుల ఎత్తుగల్గిన ఒక ఏటవాలు జారుడు బల్లలాటిది వుంది. రెండు పొడవయిన కర్రదిమ్మలమధ్య ఇనుపరేకుల్ని బిగించారు. ఈ బిగించిన వాటిలో ఏచీల వూడినా ఆజారుడురేకుల్లో ఒకటి పిల్లలకి పొడుచుకోకతప్పదు. ఇవా